నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
సిద్దిపేట
శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023
SIDDIPET
పేజీలు : 12
PAGES



శుక్రవారం రాత్రి నంగునూరు రోడ్ షోలో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

## చాలా అభివృద్ధి చేశా.. అన్ని రకాలుగా సిద్దిపేట అభివృద్ధి

# ఇంకా చేసుకుందాం..

12

- రాబోయే రోజుల్లో మరిన్ని పనులు చేసుకుందాం..
- ప్రజలే నా కుటుంబం
- నంగునూరు అంటేనే నాకు నమ్మకం, భరోసా
- రిస్క్ వద్దని చెప్పి ప్రజలతో కారుకే ఓటు వేయించాలి..
- తప్పుడు ప్రచారాలను కార్యకర్తలు తిప్పికొట్టాలి
- ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు
- నంగునూరు రోడ్ షోలో పాల్గొన్న మంత్రి
- గులాబీమయమైన నంగునూరు

**సిద్దిపేట ప్రజలే నా కుటుంబసభ్యులుగా భావించి** వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నానని, ఈ ప్రాంతాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేశానని, రానున్న రోజుల్లో మరిన్ని పనులు చేసుకుందామని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం రాత్రి నంగునూరులో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంగునూరు అంటేనే ఎంతో నమ్మకం, భరోసా అన్నారు. సీఎం కేసీఆర్‌కు సైతం నంగునూరు మండలం కోనాయిపల్లి సెంటిమెంట్ ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమాతో అన్నదాతలకు భరోసా కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ దవాఖానల్లో అన్ని వసతులు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట విద్యాలయాల హబ్‌గా మారిందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని, రైతులకు పంట రుణమాఫీ చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే మళ్లీ దొంగరాత్రి కరెంట్ వస్తుందని.. రిస్క్ వద్దని, ప్రజలతో మళ్లీ కారుకే ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను కార్యకర్తలు దీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. – *నంగునూరు, నవంబర్ 24*



నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన అశేష జనం

9



ధర్మారంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## కాంగ్రెసోళ్లకు ఎద్దు, ఎవుసం తెల్వదు

- పంట రుణమాఫీని అడ్డుకున్నది కాంగ్రెస్
- ఆసరా పింఛన్లతో వృద్ధులకు ఆర్థిక ధీమా
- సీఎం కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచుతుండు
- మూడు గంటల కరెంట్ కావాలా.. 24గంటల కరెంట్ కావాలా..?
- పూటకో పార్టీ మార్చే కొమ్మూరికి బుద్ధి చెప్పాలి
- అభివృద్ధి కోసం ఆశీర్వదించండి
- జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో ఎన్నికల ప్రచారం

**జనగామ నియోజకవర్గ** అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. మద్దూరు మండలంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి ఎద్దు, ఎవుసం తెల్వదని విమర్శించారు. మూడు గంటల కరెంట్ ఇస్తానంటున్న కాంగ్రెస్ కావాలా.. 24గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా ప్రజలే నిర్ణయించాలన్నారు. రుణమాఫీ కాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. అర్హులందరికీ పింఛన్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. – *మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 24*



హుస్నాబాద్ సభలో ప్రియాంకగాంధీ మాట్లాడుతుండగానే వెళ్లిపోతున్న జనం

10

# కాంగ్రెస్‌కు జనం షాక్

**హుస్నాబాద్‌లో ప్రియాంకగాంధీ సభ అట్టర్‌ప్లాప్**

- ఇందిరమ్మ మనవరాలిని జనం పట్టించుకోలే..
- ప్రియాంక ప్రసంగ సమయానికి వెనుదిరిగిన జనం..
- సభలో జనం కన్నా.. ఖాళీ కుర్చీలే ఎక్కువ దర్శనం
- ఎన్నో అశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నిరాశే మిగిలే..
- గెలుపు ఆశలు వదులుకున్న కాంగ్రెస్ పార్టీ
- పొన్నం ప్రభాకర్ ఆశలు అడియాశలు
- ఆర్భాటంగా సభకు ఏర్పాట్లు.. క్యాడర్‌లో నిస్తేజం

**హుస్నాబాద్‌లో శుక్రవారం** నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సభ అట్టర్ ప్లాప్ అయింది. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ వచ్చినా పెద్దగా జనం రాలేదు. ఆమె మాట్లాడే సమయానికి ఉన్న జనం వెళ్లిపోవడం కనిపించింది. ఆమె ప్రసంగం ఎవ్వరికీ అర్థం కాకపోవడంతో గుణుక్కుంటూ వెళ్లిపోయారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ సభ అట్టర్ ప్లాప్ కావడంతో ఆ పార్టీ శ్రేణులు నిరాశ గురయ్యారు. – *సిద్దిపేట, నవంబర్ 24( నమస్తే తెలంగాణ ప్రతినిధి)/హుస్నాబాద్*



జనాలు లేక ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు